# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 100 | వరంగల్ | ఆదివారం, 28 డిసెంబర్ 2025 | పేజీలు : 02




# మానుకోటలో గులాబీ

# జన ప్రభంజనం

- బీఆర్ఎస్ సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం
- సర్కార్‌పై మండిపడ్డ కేటీఆర్, ఎర్రబెల్లి



**పాలకుర్తి వాణి, మహబూబాబాద్:** జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన నూతన సర్పంచ్ ల ఆత్మీయ సన్మాన సభ శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. మహబూబాద్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మానుకోట ముఖ్య బీఆర్ఎస్ నేతల సమక్షంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లను శాలువాతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడ్డ ప్రతి కార్యకర్తలకు ఆయన అభినందించారు. సర్కార్ పై నిప్పులు జరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి నష్టం జరుగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఒక్కసారి బయటికి వచ్చి మీడియా ముందు మాట్లాడితేనే ఆయన తట్టుకోలేకపోయారన్నారు. ఇప్పటికైనా సక్రమంగా ప్రజాపాలన చేయాలని కోరారు. బిఆర్ఎస్ సర్పంచులు ఎవరికీ భయపడి పని చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాపాలనతో అందరికీ చేరువ కావాలని కోరారు. అభివృద్ధి చేసి చూపించాలన్నారు. పల్లెల బాబు కోసం శ్రమించాలన్నారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మహబూబాద్ మాజీ ఎంపీ కవిత, రేడ్యా నాయక్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, రాకేష్ రెడ్డి తదితర సీనియర్ నాయకులు హాజరై మాట్లాడారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం



**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లాకు విచ్చేసిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావుకి మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండలం కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘన స్వాగతం పలికారు. పాలకుర్తి నియోజకవర్గం నాయకులు పల్లా సురేందర్ రెడ్డి, బబ్బురి శ్రీకాంత్ గౌడ్, సింది రామోజీ, కమ్మగాని నాగన్న, వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈదురు ఐలయ్య, శ్రీరామ్ సుధీర్, నిమ్మల విజయ శ్రీనివాస్ పెద్దవంగర, కొడకండ్ల, పాలకుర్తి , దేవరుప్పుల మండలాల నాయకులు, కార్యకర్తలు గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### కమిషనరేట్ పరిధిలో

# నేరాల నియంత్రణ


2 లో


- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



## అక్రిడిటేషన్ జీవో 252ను సవరించండి

- చిన్నపత్రికలపై జరుగుతున్న కుట్రను అరికట్టాలి
- డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషనన్ కార్డులు ఇవ్వాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ జీవో ఎం.ఎస్. నెం. 252 (G.O.Ms.No.252) లోని లోపాలను సవరించాలని, గ్రామీణ జర్నలిస్టులకు మరియు చిన్న పత్రికలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డుల పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జనగామ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ ఆధ్వర్యంలో శనివారం జనగామ కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ పింకేశ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెం. 252ను సవరించాలని కోరారు. దశాబ్దాలుగా వృత్తినే నమ్ముకుని బతుకుతున్న గ్రామీణ విలేకరులు, చిన్న పత్రికల ప్రతినిధుల పొట్టకొట్టేలా ఉన్న ఈ జీవోలోని నిబంధనలను ఎత్తివేయాలన్నారు. డెస్క్జర్నలిస్టులు, వర్కింగ్జర్నలిస్టులకు వేర్వేరు కార్డులంటూ విభజించు పాలించు విధానాన్ని మానుకోవాలన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలో టీఎస్జేయూకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అడిషనల్కలెక్టర్ పింకేష్కుమార్ఈ విషయాన్ని కలెక్టర్, మంత్రి పొంగులేటి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్, ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేశ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు మాదంశెట్టి శివకుమార్, కార్యనిర్వహక కార్యదర్శి తుంగ కౌశిక్, కార్యవర్గ సభ్యుడు అఫ్రోజ్ పాల్గొన్నారు.

# కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ

## ■ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో నియంత్రణలో నేరాలు ఉన్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక ` 2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు. శాంత భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 0.53 శాతం స్వల్పంగా నేరాల పెరిగిందని గత ఏడాది 14,412 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025లో 14,456 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. నమోదు అయిన నేరాల్లో హత్య చేసిన దోపిడి కేసులు 4, దారి దోపిడీ 3, దోపిడిలు 16 కేసులు, దొంగతనాలు 355 కేసులు నమోదు కాబాడ్డాయని, హత్యలు 36, మానభంగాలకు సంబంధించి గత ఏడాది 145 కేసులు నమోదు కాగా ప్రస్తుతం సంవత్సరంలో 132 కేసులు నమోదు కాబడ్డాయన్నారు. వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు, తగ్గు ముఖం పట్టగా, పోక్సో కేసులు గత ఏడాది 364 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 405 కేసులు నమోదయాయని కమిషనర్ తెలిపారు.

### మహిళలపై నేరాలు తగ్గు ముఖం

గత ఏడాదితో పోలిస్తే 1504 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 1453 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగిందన్నారు. రూ.8 కోట్ల 62 లక్షల విలువైన మత్తు పదార్థాలు పట్టుకున్నామన్నారు. ట్రాఫిక్ కేసులకు సంబంధించి ఈ ఏడాది 1424 కేసుల్లో 430 మంది మృతి చెందగా, 1446 మంది తీవ్రంగా గాయపడ్డారని కమిషనర్ వెల్లడిరచారు. డిసిపిలు రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీ చేతన్, అదనపు డిసిపి రవి, ప్రభాకర్, శ్రీనివాస్తో పాటు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు పాల్గొన్నారు.

# బుకింగ్ యాప్ లో జిల్లా ముందంజ

## అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్




**పాలకుర్తి వాణి, జనగామ:** యూరియా బుకింగ్ యాప్ తోరైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందని అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలం, జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని ఇతర వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జనగామ, లింగాల ఘణపూర్ మండలాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా విక్రయ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియా సంచులు సరిపడినంతగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మొత్తం సీజన్ అవసరాన్ని ఒకేసారి బుక్ చేసుకోవడానికి తొందరపడవద్దన్నారు. రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.

### బుకింగ్ యాప్ తో రైతులకు ప్రయోజనాలు

* పీపిబి (PPB) నంబర్ మరియు పంట వివరాలతో సులభంగా బుకింగ్
* అందుబాటులో ఉన్న యూరియా కోటా స్పష్టంగా కనిపించడం
* సమీపంలోని అధికారిక విక్రయ కేంద్రం ఎంపిక అవకాశం
* ఎరువుల దుకాణాల వద్ద రద్దీ తగ్గింపు
* అక్రమాలు, ద్వంద్వ విక్రయాలకు అడ్డుకట్ట
* రైతుల సమయం మరియు ఖర్చు ఆదా

# భద్రకాళి సన్నిధిలో ఎర్రబెల్లి ఉషమ్మ



పాలకుర్తి వాణి, హనుమకొండ : భద్రకాళి ఆలయం సన్నిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉష ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర సినీ నిర్మాత దిల్ రాజు సతీమణి తేజస్విని తో పాటు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



# వార్డు మెంబర్‌కు సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో 11వ వార్డ్ మెంబర్ గా గుగ్గిళ్ల సురేష్ గెలుపొందడంతో పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్స్ సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో, యూనియన్ అధ్యక్షుడు రాపోలు రాము, కార్యదర్శి గజ్జి రాజు, చిలుముల్ల బాబు, మాజీ అధ్యక్షుడు, జీడి సంజయ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ లు, బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్ధమాన శ్రీనివాస్, పన్నీరు సంతోష్, శ్రీకాంత్, కాకర్ల రమేష్, ఇల్లందుల అశోక్, చిదురాల మహేష్, పోగు శ్రీకాంత్, పెనుగొండ నాగేష్, గంపల నాగరాజు గుగ్గిల నాగరాజు, చిన్నపల్లి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పాలకుర్తి యువజన కాంగ్రెస్ సమావేశం




**పాలకుర్తి వాణి, పెద్ద వంగర :** పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ అధ్యక్షతన శనివారం జరిగిన నియోజకవర్గ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న 100 రోజుల కార్యాచరణ పైన చర్చించి, యూత్ కాంగ్రెస్ విత్ iyc అప్ పైన అవగాహన కల్పించారు. యూత్ కాంగ్రెస్ నుండి సర్పంచులు గా ఉపసర్పంచుల, వార్డు మెంబర్లు గా గెలిచినవాళ్ళని, పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడినవారిని శాలువాతో హెచ్చరించారు. అనంతరం పెద్దవంగర చౌరస్తాలో ఉన్నావ్ ఘటన మీద ప్లకార్డులు నిందితునికి ఉరిశిక్ష వేయాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, రాయపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, తొర్రూరు టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, పెద్దవంగర మండల ఇంచార్జి విజయపాల్ రెడ్డి, జిల్లా సోషియల్ మీడియా కో కోఆర్డినేటర్ మహేష్, మురళి, బండారు వెంకన్న, ఆవుల మహేష్, శ్రీనాథ్, వినోద్, రాంచరణ్, హరీష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 : 00 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తెలిపారు.జిల్లా నాయకులు, మండల నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.

# సిరి ఆధ్వర్యంలో జాతీయ సెమినార్



పాలకుర్తి వాణి, పెద్దవంగర: మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన సిరి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎదునూరి సిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఝార్ఖండ్ రాష్ట్రంలోని ధన్బాద్ నగరంలో సిరి స్వచ్ఛంద సంస్థ సెమినార్ నిర్వహించారు. PAHAADI2025 జాతీయ సెమినార్ వ్యవసాయ, ఉద్యానవన మరియు అనుబంధ రంగాల ప్రోత్సాహం ద్వారా ఆదాయాన్ని రెట్టింపు చేయడం అనే అంశంపై మూడు రోజులపాటు జాతీయ సెమినార్ ముగిసింది. సిరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2002లో స్థాపించబడిన సిరి స్వచ్ఛంద సంస్థ గత 23 సంవత్సరాలుగా రైతులను సంఘాలుగా ఏర్పాటు చేస్తూ వారికి నూతన వ్యవసాయ పద్ధతులను పరిచయం చేస్తూ వ్యవసాయ రంగంలో రైతులను అగ్రగామిగా నిలవాలని కృషి చేస్తుందన్నారు. అందుకుగాను జాతీయ ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు సైతం అందుకున్నదన్నారు. గత 23సంవత్సరాలుగా ఇప్పటివరకు పదుల సంఖ్యలో జాతీయ సెమినార్లు నిర్వహించామని వివిధ శాస్త్రవేత్తలతో రైతులకు ఆదాయ అభివృద్ధిపై నూతన పద్ధతులను పరిచయం చేస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బ్రజేంద్ర పాల్గొన్నారు.

# పాలకుర్తి యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

**పాలకుర్తి వాణి, పెద్ద వంగర :** పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ అధ్యక్షతన శనివారం జరిగిన నియోజకవర్గ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న 100 రోజుల కార్యాచరణ పైన చర్చించి, యూత్ కాంగ్రెస్ విత్ iyc అప్ పైన అవగాహన కల్పించారు. యూత్ కాంగ్రెస్ నుండి సర్పంచులు గా ఉపసర్పంచుల, వార్డు మెంబర్లు గా గెలిచినవాళ్ళని, పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడినవారిని శాలువాతో హెచ్చరించారు. అనంతరం పెద్దవంగర చౌరస్తాలో ఉన్నావ్ ఘటన మీద ప్లకార్డులు నిందితునికి ఉరిశిక్ష వేయాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, రాయపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, తొర్రూరు టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, పెద్దవంగర మండల ఇంచార్జి విజయపాల్ రెడ్డి, జిల్లా సోషియల్ మీడియా కో కోఆర్డినేటర్ మహేష్, మురళి, బండారు వెంకన్న, ఆవుల మహేష్, శ్రీనాథ్, వినోద్, రాంచరణ్, హరీష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341